ChimataMusic.com

## అంకితం నీకే అంకితం..

**చిత్రం: స్వప్న (1980)**

**పాడినవారు: S P బాలు**

**గీతరచయిత: దాసరి నారాయణరావు**

**సంగీతం: సత్యం**

**పల్లవి:**

అంకితం..నీకే అంకితం..

అంకితం నీకే అంకితం..

నూరేళ్ళ ఈ జీవితం..

అంకితం నీకే అంకితం..

నూరేళ్ళ ఈ జీవితం..

అంకితం నీకే అంకితం..

ఓ ప్రియా.. ఓ ప్రియా.. ఓ ప్రియా..

**చరణం 1:**

కాళిదాసు కలమందు చిందు అపురూప దివ్య కవిత..

త్యాగరాయ కృతులందు వెలయు గీతార్ధసార నవత..

నవవసంత శోభనామయూఖ..

లలిత లలిత రాగ చంద్రలేఖ..

స్వరము స్వరము కలయికలో ఒక రాగం పుడుతుందీ..

మనసు మనసు కలయికలో అనురాగం పుడుతుందీ..

స్వరము స్వరము కలయికలో ఒక రాగం పుడుతుంది..

మనసు మనసు కలయికలో అనురాగం పుడుతుంది..

ఆ అనురాగం ఒక ఆలయమైతే.. ఆ అలయ దేవత నీవైతే..

ఆ అలయ దేవత నీవైతే..

గానం గాత్రం గీతం భావం.. సర్వం అంకితం..

**అంకితం నీకే అంకితం..**

## చరణం 2:

లోకవినుత జయదేవ శ్లోక శృంగార రాగ ద్వీప..

భరత శాస్త్ర రమణీయ నాద నవ హావ భావ రూప..

స్వర విలాస హాస చతుర నయన..

సుమ వికాస భాస సుందర వదన..

నింగి నేల కలయికతో ఒక ప్రళయం అవుతుందీ..

ప్రేమ ప్రేమ కలయికతో ఒక ప్రణయం పుడుతుందీ..

నింగి నేల కలయికతో ఒక ప్రళయం అవుతుంది..

ప్రేమ ప్రేమ కలయికతో ఒక ప్రణయం పుడుతుంది..

ఆ ప్రణయం ఒక గోపురమైతే.. ఆ గోపుర కలశం నీవైతే..

ఆ గోపుర కలశం నీవైతే..

పుష్పం పత్రం ధూపం దీపం..  సర్వం అంకితం..

**అంకితం నీకే అంకితం..**

**నూరేళ్ళ ఈ జీవితం..**

**అంకితం నీకే అంకితం..**

**ఓ ప్రియా.. ఓ ప్రియా.. ఓ ప్రియా..**